04.09.2020

ఈనాడు

## కేంద్రీయ విద్యాలయంలో ప్రవేశాలు

విజయనగరం విద్యావిభాగం, న్యూస్‌టుడే: కేంద్రీయ విద్యాలయం (బాబామెట్ట విజయనగరం)లో ఒకటో తరగతి షెడ్యూల్డ్ తెగ (ఎస్టీ) కేటగిరీలో మిగిలిన రెండు సీట్లలో ప్రవేశాలకు అర్హులైన అభ్యర్థులు ఆఫ్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలని ప్రధానాచార్యులు జి.శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల తొమ్మిదోతేదీ సాయంత్రం 5 గంటలలోపు దరఖాస్తులు స్వీకరిస్తారని పేర్కొన్నారు. ఆసక్తిగల తల్లిదండ్రులు కార్యాలయాన్ని లేదా http://vizianagaram.kvs.ac.in వెబ్‌సైట్‌లో సంప్రదించాలని కోరారు.

సాక్షి
విజయనగరం

## మిగులు సీట్ల భర్తీకి నోటిఫికేషన్

విజయనగరంఅర్బన్: నగరంలోని కేంద్రీయ విద్యాలయంలో మిగులు సీట్ల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసినట్లు ప్రిన్సిపాల్ జి.శ్రీనివాసరావు గురువారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఒకటో తరగతి ప్రవేశాలలో ఎస్టీ కేటగిరికి మిగిలిన రెండు సీట్లు భర్తీ కోసం అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామన్నారు. ఆసక్తిగల అభ్యర్థులు ఈనెల 9లోపు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

## బాబామెట్ట కేంద్రీయ విద్యాలయంలో ఎస్టీలకు రెండు సీట్లు ఖాళీ

విశాలాంధ్ర-విజయనగరంటౌన్: పట్టణంలోని బాబామెట్టలో ఉన్న కేంద్రీయ విద్యాలయంలో 1వ తరగతిప్రవేశానికి సంబంధించి పూర్తిగా సీట్లు భర్తీ అయ్యాయని, కానీ ఎస్టీ కేటగిరీకి సంభందించి రెండు సీట్లు ఖాళీగా ఉన్నాయని విద్యాలయం ప్రిన్సిపాల్ శ్రీనివాసులు తెలిపారు. అర్హులైన అభ్యర్థుల నుంచి ఆఫ్‌లైన్‌లో దరఖాస్తులను కోరుతున్నామన్నారు. దరఖాస్తు చేసుకునేవారికి ఈనెల 9వ తేదీ సాయంత్రం 4గంటల వరకు గడువు ఉందని తెలిపారు. ఆసక్తి కలిగిన తల్లిదండ్రులు ఇతర వివరాలకు తమ విద్యాలయాన్ని, లేదా వెబ్‌సైట్‌ను సంప్రదించవ్చని సూచించారు.